# రెబ్బాప్రగడ రేడియో

రెబ్బాప్రగడ సుబ్బారాయుడు ఒక డబ్బా! అది అతని వాగుడికి మెచ్చి, మిత్రబృందమిచ్చిన ముద్దుపేరు. ముద్దుపేరు మొద్దుగా తోస్తే, అసలు పేరు జమాయించి పిలవడం కూడా కద్దు. అందుకని కొందరం డబ్బారేకుల సుబ్బారాయుడు, మొత్తంగా డి. రాయుడు అంటాము.

ఇంతకీ చెప్పొచ్చేదేమిటంటే, రెబ్బాప్రగడ ముఖం రేడియో పేరు చెబితే రేడియం డయల్ లా వికసిస్తుంది, గాఢాంధకారంలో కూడా.

అందులోనూ అతనికి రేడియం డయల్ గల రేడియో నూటయాభై రూపాయలలోపున దాదాపు పదిహేను ఇన్‌స్టాల్‌మెంట్సులో ఎవరన్నా ఇస్తామని ప్రకటిస్తే బాగుంటుందనిపిస్తుంది.

రేడియో కంపెనీ వాళ్ల ప్రకటనలు అన్నీ తప్పక చూస్తాడు. వివిధ చిత్రాలు—రేడియోలవి—కత్తిరించి ఆల్బమ్ కూడా తయారు చేశాడు.

రేడియో కంపెనీలు, వాటి ఎడ్రసులు, అవి తయారుచేసే రకాలు అతనికి కంఠోపాఠం. రెండో పంచవర్ష ప్రణాళికానంతరానికి దేశంలో రేడియో సెట్లు అసంఖ్యాకంగా తయారవుతున్నాయన్న వార్త విన్నప్పుడు అమితమైన సంతోషం కలిగి, ఆ వార్త అందరికీ చాటాలనుకుని, సంతోషభారం చేత కదలలేక అట్లాగే కూర్చుండిపోయి ఆఖరికి తన డైరీలో కూడా వ్రాయడం మర్చిపోయేడు.

అసలతనికి రేడియో ఇంజనీరింగ్ నేర్చుకుని, చవకగా రేడియోలు ఉత్పత్తి చేసి, ప్రజలకు అందించాలనే ఉద్దేశం ఉంది. అందుకని కరస్పాండెన్సు ద్వారా రేడియో ఇంజనీరింగ్ అండ్ సర్వీసింగ్ నేర్పే సంస్థలతో చాలా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేడు.

ఒక కార్డుతో వాళ్లు చెప్పలేనంత ఉచిత సారస్వతాన్ని గుప్పించేవారు. ఐదారు వందలవరకు నెలలవారీగా కట్టాల్సి వస్తుందని చూసేటప్పటికి గుండె ఆగినంత పనయ్యేది. ఐతేనేం 'నేర్చుకొంటూ సంపాదించండి' అనే హెచ్చరిక ఆకర్షవంతమైనదిగా తోచేది.

నెలకు ఇరవై కట్టాలి. ఇప్పటికే అసలు తలక్రిందులవుతుంటే, మిగిలిన జీతంతో ఎలా గడపగలడు. అసంభవం! అందుకని అణగారని కోరికను ఎలాగో అణిచేసుకున్నాడు.

హోటల్లో రేడియో విన్నప్పుడు వొళ్ళు మండుకుపోయి, అయ్యరు దగ్గరకు వెళ్ళి, "కాసేపు అది ఆపు చేద్దురూ" అనేవాడు. మనసులో వినాలనే వుండేది. కాని తీరని కసితో అలా అనేవాడు.

ఏదైనా సినిమాబండి ప్రచారం చేస్తూ వచ్చి, వీధి మొగలో ఆగితే చెవులు రిక్కబెట్టి వినేవాడు.

ధనవంతుల ఇళ్ళలో రేడియోధ్వనులు విన్నా, కారులో రేడియో ఉన్నట్టు కనపడినా రెబ్బాప్రగడ కోపానికి అంతు ఉండేది కాదు. వాళ్ళకి కారులో కూడా రేడియో వుంది; తనకి ఇంట్లో లేదుకదా, కనీసం పక్కవాటా వాళ్ళకి కూడా లేదు. అదీ కసి. అందుకని ఈ మధ్య సామ్యవాది అయినట్టు మాట్లాడుతున్నాడు.

## శాంతి కృష్ణమూర్తి

అతనికి రేడియో నాటికలు, న్యూస్, క్రికెట్ కామెంటరీలు వినాలనీ, న్యూస్ ఎప్పటిదప్పుడు తెల్సుకోవాలనీ ఉండేది. అది వీలయ్యేది కాదు. మొదటిరోజుల్లో రేడియో గల మిత్రుల్ని అడగాలని అనుకునేవాడు. వాళ్లు 'పోనిద్దూ' అంటే అతని పంచప్రాణాలూ హారతికర్పూరంలా హరించుకుపోయినట్టయి, గిజగిజలాడి, చివరికి అది విరమించుకున్నాడు.

రేడియో మెకానిజం కనీసం లోకల్ డీలర్సు వద్ద నేర్చుకుందామని వాళ్ళచుట్టూ అనేకసార్లు ప్రదక్షిణం చేసేడు. కాని ఎవరి వ్యాపార రహస్యం ఎవరు చెబుతారు? ఆ రహస్యం ఎరక్క, వాళ్ళకి కాఫీఖర్చులు పెట్టి, దండుగపాలయ్యేడు.

మొత్తం రెండువందలరూపాయల్లో రేడియోలు, వాయిదాలపద్ధతిని ఇచ్చే అవకాశం రాగానే అతనికి బ్రహ్మరథం ఎక్కినంత పనిఅయింది.

ఒకనెల్లో ఒకటో తారీఖున ఆఫీసునుంచి ఇంటికి పెందరాళే వొచ్చాడు.

"మాశావోయ్, సుశీలా!" అన్నాడు. జేబు బరువును చూపుతూ.

'చూశానండీ, సుబ్బారాయుడుగారూ' అందామనుకుంది కాని ఎందువల్లో, నాలిక తిరగలేదు; అందుకని, "అదే నా గొప్ప! రేపటికి కరిగిపోకుండా వుంటే సరి" అంది. అలాంటి ఒకటో తారీఖులు చాలా చూసిన సుశీల.

"అదిగాదోయ్; దొరగారు రేడియో కొంటున్నారు!"

"ఎంతకీ?"

"రెండువొందలు, వాయిదాల పద్ధతిని"

"భేష్! ఇంకేం? కాబినెట్ చూసి సంతోషించాలా? లేక శబ్దం వినపడుతుందా?" అంటూ నవ్వసాగింది.

అతను నిరుత్సాహపడ్డాడు. "ఏం?"

"లేకపోతే అదేమిటండీ; మా పెద్దన్నగారు ఎనిమిదివందలు పెట్టి కొన్నారు. కనీసం మూడు, నాలుగువందలన్నా పెట్టందే రేడియో ఏమిటి? ఒకవేళ కొన్నా మూనాళ్లకే ముక్కలవుతుంది."

"గొప్పగావుంది, నువ్వనేది—శుభం పలకరా, మంకెన్న...అన్నట్టు. ధరలు తగినా మనం ఎక్కువ పెట్టి కొనాలన్న మాట!"

"పెట్టేధరనిబట్టే సరుకు వుంటుంది."

"అది అన్ని విషయాల్లో నిజం కాదు. కంపెనీ ప్రఖ్యాతుల్ని బట్టి, ఎక్కువ రేట్లకి ప్రజలపై రుద్దుతుంటారు - నీలాగ భ్రమసిపోయేవాళ్ళుంటారుగదా అని."

"మీకు కావాలనివున్నప్పుడు వాదనని ఎలాగైనా మలేస్తారు; ఇంక నాతో చెప్పడమెందుకు?"

"హోమ్‌డిపార్టుమెంట్‌తో సలహా!"

"పాటించని సలహాలు పొందడమూ అనవసరమే అనుకుంటాను."

"ఇంతకీ నీవనేది ఏమిటి?"

"ఆ డబ్బు బ్యాంకులో నిలువ వేసుకోండి. ఓ మూడువందలు అయ్యాక హాయిగా కొనుక్కోవచ్చు. మంచిరేడియో వస్తుంది. తక్కువధరలో లభిస్తుంది, వాయిదాల పద్ధతి కన్నా."

"సలహా బాగానే వుంది. కాని మూడేళ్ళనుండీ అలాంటిదానికే యత్నించాను. కాని అది అసాధ్యం! మనలాంటి తక్కువ జీతగాళ్ళు అప్పుచేసి ఆశల్ని తీర్చుకుంటూ, నెమ్మదిగా కష్టపడుతూ అప్పులు తీర్చుకోవ

ం గత్యంతరం. లేకపోతే కోరికలు సు ప్త
ం కాల్లా నే వుండిపోతాయి. ఏమంటావ్?"
'మీ ఇష్టం!"

అతను ఆలోచిస్తో కుర్చీలో కూర్చుండి
పూడు. భార్య గ్లాసు క్కు లో ని కాఫీ
ం-చింది.

కాఫీ చప్పరిస్తో చప్పబడిన హృదయాన్ని
త్తుతో అనుకోసాగేడు: "అసలు కళా
హృదయాలు దేవుడెందుకిస్తాడో? ఇచ్చిన
ను దానితో బాటు డబ్బుకూడా యియ్య
వదూ?"

ఆ తీరనికోరిక ఎంత గా నో ఎన్నాళ్లి
చో అతని హృదయాన్ని రంపంతో
సి రాపాడిస్తోంది.

"ఏమిటాలోచిస్తున్నారు?" అంది భార్య,
అతని ఆలోచనల్ని ముఖంమీద చదువుతో
న్నట్టుగా.

"ఆఁ. ఏంలేదు! నిన్నే మాట ఇచ్చాను.
వాళ్ళు మనకోసం ఒక సెట్ రెడీగా వుంచు
తామన్నారు. ఇప్పుడో వంద ఇస్తే చాలు.
మిగిలింది మూడు వాయిదాల్లో యివ్వ
వచ్చన్నారు."

"చాలాబాగుంది. ఇంక అడ్డం కేముంది.
ఆర్డరిచ్చేశాక అనుజ్ఞలూ, ఆజ్ఞలూ ఎందుకు
తక్షణమే వెళ్లిరండి."

ఆ రోజంతా ఆలోచనల్తో అతను అసలు
బజారువైపే వెళ్లలేకపోయాడు. సుశీల
మురిపెంలో అడ్డడమే అతన్ని దిగజార్చింది.

మర్నాడు సాయంత్రం జేబులో నూరు
రూపాయలకుపైగా నింపుకుని కంపెనీకి
తిన్నగా ఆఫీసునుండే వెళ్లాడు.

అతనికోసం నిర్మించిన సెట్టు అప్పటికే
అమ్మకమైపోయింది.

"సారీ, మిస్టర్! నిన్న వస్తామని మీరు
రాలేదు; ఇదుగో ఇప్పుడే అమ్మేశాను.
మీరు ఓ పది నిమిషాలు ముందు వచ్చినా
బాగుండేది" అన్నాడు, మేనేజర్.

సుబ్బారాయుడు నీరైపోయేడు. కుర్చీ
మీద కూర్చున్న వాడు అట్లాగే రాయైనట్లు
గా కదలకుండా ఉండి పోయాడో క్షణం.

రేడియో ఇంటికి తీసుకువెళ్ళి భార్యని
అనూహ్యంగా ఆశ్చర్య సముద్రంలో ముంచా
లని రిక్షాలో వస్తూ దారిపొడుగునా వేసిన
అంచనా పటాపంచలై పోయింది.

రాత్రి తొమ్మిదింటికి, తెల్ల మొహం
వేసుకొని, ఇంటికి చేరాడు.

"సినిమాకి వెంచేశారా?" అంది సుశీల.

"ఊఁ" అన్నాడు అన్యమనస్కంగా.

భోజనాల వద్ద అన్నం చల్లబడి బిరుసు
ఎక్కిందనీ, నెయ్యి పేరుకు పోయిందనీ,
కూరలో ఉప్పు జాస్తిగా వుందనీ, పెరుగు
పులిసిందనీ సాధించేడు.

నిజానికి అన్నీ బాగానే వున్నాయని


# జబ్బుపడిలేచిన తరువాత శీఘ్రంగా కోల్కొనే మార్గం

జబ్బుపడి లేచిన తరువాత శీఘ్రంగా కోల్కొనడానికి సులభంగా జీర్ణమై బలము ఇచ్చే ఆహారం తీసుకొనడం ముఖ్యమైన విషయం. అటి ఆహారమే 'ఓవల్ టైన్'. దాని కమ్మని వాసన ఆకలి చచ్చిపోయిన వారికి గూడ నోరు వూరించును. దానిలోని కేంద్రీకృతపోషణ ద్రవ్యములు నరములకు ధాతువులకు జవసత్వము లొసగును.

'ఓవల్ టైన్' స్వాభావికమైన ఆహారములతో చేయబడి అదనముగా బి & డి విటమినుల పదార్థములు చేర్చబడ్డాయి

త్వరగా కోల్కొనడానికి డాక్టర్లు, నర్సులు 'ఓవల్ టైన్' శిఫారసు చేస్తారు. హాయిగా నిద్ర పట్టుటకు, రోగి నిద్రపోయే ముందు రాత్రిపూట ఒక గిన్నెడు ఓవల్ టైన్ త్రాగవలసిందిగా వారు సలహా యిస్తారు.




రేడియో సిలోన్ మీద ఓవల్ టైన్ అమెచూర్ కాలక్షేపం వినండి. (హిందీ - 41.72 మీటర్లు) శనివారములు రాత్రి 8 నుంచి 8-30 గం.లు (ఇంగ్లీషు - 9620 కిలో సైకిల్సు-31 మీటరు) ఆదివారములు రా. 8 నుంచి 8-30 గం. లు.

ప్రతి డబ్బాలో ఆరోగ్యం వున్నది

## ఓవల్ టైన్

డిస్ట్రిబ్యూటర్లు:
గ్రాహమ్స్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

IV 495

# ★ రెబ్బాప్రగడ రేడియో ★

తెల్సు సుశీలకి కాని ఏమీ జవాబివ్వలేదు. ఇస్తే మరికొంత ధుమారంరేగుతుంది

"అంతకోప మెందుకు, ఆరేడియో ఏదో కొనుక్కుందురూ. అయిన ఖర్చుల్లో అదొకటి" అంది సుశీల నిద్ర పోయేముందు.

"అన్నయ్యింకి మనం వెళ్లికపోతే వాళ్ళు ఆకట్టి అక్కే బెడతారేమిటి? నిన్న నువ్వు ఫుల్లవేశావు' ఈ వేళేమో అది అమ్మేశారు మన మొహాలకి రేడియో ఏమిటి లే"

నిష్ఠురంగానే సణుక్కున్నాడు

"ఇంక లేవా?"

"మళ్లా పదిహేను రోజుల దాకా ఇవ్వలేనన్నాడు

"అప్పుడే కొనండి"

"అందాకా డబ్బుండొద్దూ?"

"వేలేకం పెనీలో కొనండి"

"అవంత మంచివికావు"

వారంగడిచింది. రోడ్డుమీద పోతుంటే సుబ్బారాయుడ్ని పిల్చి రేడియో డీలర్ రేడియోవచ్చిందన్నాడు. రెబ్బాప్రగడ మొహం రేడియంలా మెరిసింది. కాని డబ్బు మాటగుర్తుకొచ్చి కాంతి విహీనమైంది

"నాలుగు రోజులుండండి డబ్బుకి రాస్తాను రాగానే తీసుకుంటూ" అని ఆ డీలర్ వద్దే ఒక పోస్టుకార్డు తీసుకుని, వాళ్ళ నాన్నకి ఓవుత్తరం రాశాడు, 100 రూ॥లు పంపమని.

నాన్న ఉద్యోగం చేస్తూ కూడా ఇంటి డబ్బు కాశించడం బాగులేదనీ, రెక్కల మీదే ఆధారపడాలనీ, ఆర్థిక మాంద్యం ఎక్కువగా వుందనీ, ధాన్యంధరలు అంత బాగాలేదనీ, పైసదగ్గర్నుంచి జాగ్రత్తగా ఖర్చు చేయమనీ పరివిధాల రాస్తూ, తను పంపే డబ్బులో ప్రతీ అణా తన రక్తపు చుక్క సమానమని హెచ్చరించాడు

ఉత్తరం కొంచెం ఉడుకుమోతుతనాన్ని కలిగించినా డబ్బు వచ్చినందుకు సంతోషిస్తూ, షాపుకి బయలుదేరేడు. తండ్రి చాలా పిసినిగొట్టు. అందువల్లే ఈ నాలుగేళ్లల్లోనూ ఆయన్ని ఒక కానీ కూడా అడగలేదు. స్వశక్తివల్లే బతకాలని ఆశించాడు.

కాని ఈసారి అడక్క తప్పలేదు. అందు చేత అహంకొంత దెబ్బతింది

చిన్నపిల్లవాడిని మోస్తున్నట్టుగా కాలి మీద పెట్టుకుని, జాగ్రత్తగా రేడియోను ఇంటికి చేర్చాడు, తొమ్మిదింటికి

రేడియోని చూసిన సుశీల ముఖం చిట్లించక పోవడంతో అతనికి ధైర్యం కలిగింది రాత్రి పదకొండు గంటలవరకూ రేడియో వింటూ ఆనందించారు, దంపతులు ఆధ్వని చుట్టుపక్కల వాళ్ళని కూడా ఆకర్షించింది వాళ్ళల్లో కొందరు లోలోపల ఈర్ష్య పొందసాగేరు.

'తనొక్కడికే రేడియో ఉన్నట్టు'

'కాఫీ ఫలహారాలూ రేడియో దగ్గరే నమ్మా!'

'ఎలక్ట్రిక్ బిల్లు వచ్చినప్పుడు తెలుస్తుంది' అలా నడిచేయి అమ్మలక్కల గుసగుసలు.

సుశీల మర్నాటివరకూ రేడియో తాకలేదు. కాని భర్త ఆఫీసుకు వెళ్ళినప్పుడు రేడియో తనకు ఎంతగా తోడ్పడేదీ తెల్సుకుని, దానిలో కాలక్షేపం చేసింది.

భర్తని 'చవకరేడియో' అని అవహేళన చేసినందుకు కించపడింది. వస్తువుల ధరలు ఎల్లకాలం ఒకలాగే వుండవని గ్రహించి సంతృప్తి పడింది ఆ వేళ సుబ్బారాయుడు నలుగురు మిత్రులతో ఇంటికి ఆరున్నర గంటలకి వచ్చాడు సిలోన్నుండి అరవ సంగీతము వినవస్తోంది.

లోపలకి వెళ్ళి సుశీలతో కాఫీ చెయ్యమని చెప్పి తిరిగి ముందు గదిలోకి వచ్చేడు.

మిత్రులు రేడియోపై తమ అభిప్రాయాలు చెబుతో అభినందనలు తెల్పసాగేరు.

ఇంతలో కాఫీ తయారైంది. అంతా దానిని చప్పరిస్తో కూర్చున్నారు.

"మా నాన్న నూరు రూపాయలు పంపేడోయ్! దానితోనే కొన్నాను" రహస్యం బయట పడేశాడు, "ఇవి పాపపు రోజులు, నిజంగా కష్టపడి తిండిమాని దాచుకు కొనుక్కున్నా అనుమానిస్తుంది లోకం" అని భయపడుతున్నట్టుగా

"మిగతా డబ్బు ఎలాగో నేనే సర్దుకుంటాను", అన్నాడు తిరిగి, తృప్తిగా.

"ఏడైంది వార్తలు పెట్టవోయ్" అన్నాడు ఒకడు.

రెబ్బాప్రగడ, వాల్యూమ్ తగ్గించి, బ్యాండ్ మార్చి, 411 మీటర్ల మీద హైద్రాబాద్ స్టేషన్ను మీడియం వేవ్ లో ట్యూన్ చేశి వాల్యూమ్ హెచ్చించాడు.

అందరూ శ్రద్ధగా వినసాగేరు—మూడో ప్రపంచ మహాయుద్ధం ఎక్కడ ముంచుకు వస్తుందో అన్నట్టుగా

"ఆలిండియా రేడియో . వార్తలు .. చదువుతున్నది. "

అంతే! తర్వాత శబ్దంరాలేదు. లోపల లైటుమాత్రం వెలుగుతోంది. అతనిగుండె వేగంగా కొట్టుకుంది, స్విచ్ ఆఫ్ చేసి, మళ్లా వేశాడు; ధ్వనిరాలేదు

బెజవాడ, మద్రాస్, ఢిల్లీ స్టేషన్లు పెట్టేడు. ఎక్కడా ధ్వనిరాలేదు; బజ్ అనేశబ్దం తప్ప

అందరూ నిశ్చేష్టులయ్యారు.

'చవకరేడియో లింతేనోయ్' అన్నాడు ఓమిత్రుడు

'ఏదోడిఫెక్టు' అన్నాడు మరొకడు.

పదినిమిషాలు చాలా ప్రయత్నించాడు, సుబ్బారాయుడు. కాని ధ్వనిరాలేదు. చివరికి ఆపేసి "వాళ్ళు పరీక్షించుకునే ఇచ్చారు. ఏమైందో తెలీడంలేదు. ఐనా గ్యారంటీవుందిగా' కష్టంగానే చిరునవ్వు తెచ్చుకున్నాడు. మిత్రులు మర్నాడు వెళ్ళి దానివిషయం కనుక్కోమనీ, లేకపోతే డబ్బు దండుగవుతుందనీ, మరీమరీ చెప్పి, తమ ఇళ్ళకి వెళ్ళిపోయారు

"శని, అంతాశని " అన్నాడు వంటింట్లోకివెళ్ళి

"ఏం?"

జరిగింది చెప్పాడు

"అలా ఎందుకైంది? నడవండి చూద్దాం" అంది సుశీల సానుభూతి పూర్వకంగా

ఇద్దరూ యత్నించారు. కాని రేడియో పాడలేదు.

సుశీల "మంచిరేడియో కొనుక్కుందా


## అతిమూత్రవ్యాధి నెమ్మదించును

మూత్రంలో చక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి (DIABETES అంటారు ఇది ఎంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే దీని పాలబడినవారు ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం, ఆకలి తరచుగా చక్కెరతోగాని లేక చక్కెరలేకుండగాని మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి వీనస్ ఛారమ్ అనేక సంవత్సరముల పరిశోధనల ఫలితంగా తయారు కాబడినది దీన్ని వాడటంవల్ల వేనకు వేల మందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవలేక మూడవ రోజు మందేమూత్రంలోచక్కెర తగ్గించి అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది మూడురోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది దీనికి పత్యంలేదు ఇన్ జెక్షన్లు అవసరం లేదు వివరముల గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి ఉచితంగా పంపెదము

60 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు.
ప్యాకింగు పోస్టేజి ఉచితము

Venus Research Laboratory(A.P W)
P O Box No 587, Calcutta

ంటే విన్నారూ? ఇది వాళ్ళమొహాన్నా ట్టి, కొంచెం ఖరీదైంది తీసుకోండి" ంది.

సుబ్బారాయుడికి తోక త్రొక్కినట్ట ంది. చర్రున లేచాడు. "మొదటినుండి ాటలే ఇనిలా తగులుకున్నాయి. ఆవేళ ేడియోయే అమ్మకమైపోయింది. ఈ వేళ క్షేపంలాంటిది పల్కడమే లేదు. అంతా ). ." అని అరిచాడు.

"ఆలోచించుకోకండా చవక బారు స్తువుల్ని కొని ఇని అనుకుంటూ ఇంకిస్తే ఎలాభం?" సుశీల అంటించింది.

ఆనాడు అతనికి భోజనమే సయించ లేదు. ఏమీ తోచలేదు.

రాత్రి పదింటింకి తిరిగి రేడియో పెట్టేడు. పాటలు బాగా వచ్చాయి ఆ దంపతుల హృదయాలు తిరిగి ఆనందాను భూతితో నిండేయి.

మర్నాడూ అట్లాగే జరిగింది. రోజంతా బాగానే పనిచేసింది. ఏడింటినుండి తొమ్మిది వరకూ ఆ 'జబ్బు' వచ్చింది. అదేమిటో అతను 'డయగ్నైజ్' చెయ్యలేకపోయాడు.

మూడోనాడు దాన్ని తిరిగి డీలర్ వద్దకు తీసుకు వెళ్లాడు

అతడంతా విని "మీ లైన్‌లో వోల్టేజ్ ఉన్నట్టుంది." అని ఒక స్క్రూ బిగించి ఇచ్చేశాడు. ఆనాటినుండీ రేడియో బాగానే పని చెయ్యసాగింది.

రోజుకు ఏ పదహారు గంటలో రేడియో పెట్టకుని ఆనందించసాగేరు, వాళ్లు

ఆ రోజు సెలవు. అతను క్రితం రోజే 'వాణి' కొని, ముఖ్యమైన ప్రోగ్రాంలు క్రింద గీటుపెటాడు.

కాఫీ తాగి రేడియో ముందు కూచున్నాడన్న మాటేగాని అతనికి శ్రావ్య సంగీతమనేదే వినపడలేదు. హైదరాబాద్ లో ఎవరో 'సరిగమ పదనిసల'తో కుస్తీ పడుతున్నారు. విజయవాడనుండి పిల్లల కార్యక్రమం. ఇంకో స్టేషన్‌లో తబలాలతో పోరాటం. త్రిప్పి త్రిప్పి సిలన్ వేసే తీగాడు.

అప్పుడప్పుడు తలనొప్పి పోగొట్టే మందు ప్రకటనలు తలనొప్పి కలిగించినా కొన్ని హిందీపాటలు వీనులకు విందు చేయసాగాయి హిందీ అంతగా అతనికి రాకపోయినా శ్రావ్యమైన తెలుగుపాటకోసం చెవులు రిక్కించుకున్నాడు. ఒంటిగంటకు మద్రాస్ నుండి గాన సుధ అని వుంది. అతను సరిగా ఆ టయిమ్‌కే రేడియో పెట్టాడు. తిరిగి కర్మ

(32-వ పేజీ చూడండి)


'అనాసిన్
నొప్పిని జయించుటకు
నాలుగు మందుల కూడిక

1. క్వైనైన్ సల్ఫేట్ 2. ఫినాసిటిన్
3. కఫిన్ 4. అసిటిల్ సాలిసిలిక్ ఏసిడ్

'అనాసిన్'— గొప్ప బాధానివారిణి—వైజ్ఞానికంగా కూర్చబడిన నాలుగు మందులను, గలిగియున్నది, అవి నరములముఖ్యస్థానము లందు సంయుక్తచర్యను జరిపి, తలనొప్పులు, జలుబులు, జ్వరము, దంతబాధ, కండ నొప్పులనుండి యాధిగా, సురక్షితమైన శీఘ్రవిముక్తిని గలిగించును బాధానివారణకు 'అనాసిన్' కంటె అతివేగముగా పనిచేయునట్టిది మరేదీ లేదు. సేవించుటకు 'అనాసిన్' కంటె అతిసురక్షితమైనట్టిది మరేదీ లేదు. జ్ఞాపకముంచు కొనుడు! 'అనాసిన్' వైద్యుని ఔషధయోగము వంటిది. అది గుండెలకు హానిగాని కడుపు ఉబ్బరముగాని కలిగించదు 'అనాసిన్' లక్షలాది జనులకు బాధానివారణి ఎందుకనగా ప్రతివారున్ను, 'అనాసిన్' ను కొనగలరు.
ఒక ప్యాకెట్ ధర 2 అణాలు మాత్రమే.




నాలుగు మందుల
సూత్రమైన
'అనాసిన్
వాడుడు